# యోహాను సువార్త

### రచయితను గూర్చి...

యోహాను అను పేరును ఇంగ్లీషు బాషలో జాన్ లేక జొహానన్ అంటారు. దీనికి యెహోవా బహుమానము అని అర్థము. సువార్తికుడైన యోహాను బేత్సయిదాలో జెబెదయి, సలోమి దంపతులకు జన్మించెను. ఇతడు మరియొక అపొస్తులుడైన యాకోబుకు సహోదరుడు. ఇతడు యేసు ప్రేమించిన శిష్యుడుగా తన సువార్తలో తనను గూర్చి వ్రాసికొనియున్నాడు. ఈ సువార్తలో ఎక్కడా ఇతని పేరులేని కారణముగా కొందరు ఈ సువార్త రచయిత యోహాను కాదని రుజువు చేయ పూనుకొనిరి, గాని ఎన్నో చారిత్రిక ఆధారములు యోహానే యీ సువార్త గ్రంథమును వ్రాసినట్లు నిర్ధారించుటచేత అది వారికి సాధ్యపడలేదు. ఈ యోహాను క్రీస్తు శిష్యునిగా పిలువబడక మునుపు బాప్తిస్మమిచ్చు యోహాను బోధకు ఆకర్షితుడై అతనికి శిష్యుడుగా ఉండెను. బాప్తిస్మమిచ్చు యోహాను యేసుక్రీస్తును చూచి ఇదిగో దేవుని గొఱ్ఱెపిల్ల, అని చెప్పినప్పుడు సీమోను పేతురు సహోదరుడైన అంద్రెయ, జెబెదయి కుమారుడును సువార్తికుడునైన యోహాను యేసును వెంబడించి, ఈ గ్రంథ రచయిత, ఒక రోజంతా ఆయనతో నుండెను (యోహాను 1:39). ఈ విధముగా యోహాను, యేసుకు మొదటి యిద్దరి శిష్యులలో నొకడుగా పరిగణింపబడుచున్నాడు.

కానా పురములో ఆయన మొట్టమొదటి సూచకక్రియ నీటిని ద్రాక్షారసముగా మార్చినప్పుడు. సుఖారులో యాకోబు బావి వద్ద సమరయ స్త్రీతో మాటలాడినప్పుడు, యేసు వెంబడనున్న ఆరుగురు శిష్యులలో ఈ యోహాను ఒకడు. సీమోను పేతురు, అంద్రెయవలె, ఈ యోహాను అతని సహోదరుడు యాకోబు, తండ్రిజెబెదయి అందరూ చేపలను పట్టు జాలరులే. యేసు పిలుపు ననుసరించి తన తండ్రిని, వృత్తిని పనివారికి విడచిపెట్టి, యేసుకు శిష్యుడుగా చేరి తిరిగి ఆ పనిచేయుటకు పోలేదు. యేసు దృష్టిలో అతినమ్మకస్థుడైన శిష్యుడు యోహాను. యేసు అంతరంగిక శిష్యులైన ముగ్గురు పేతురు యాకోబు యోహానులలో నొకడు. యేసు ఈ సహోదరులిద్దరికి అనగా యోహాను, అతని సహోదరుడు యాకోబుకు బోయనెర్గసు అనిపేరు పెట్టెను. బోయనెర్గసు అనగా ఉరిమెడు వారు అని అర్థము.

శిష్యులందరిలో కోపిష్టిగా నుండెనో ఏమో, రెండుమారులు మొదట సమరయులు యేసును నిరాకరించినప్పుడు వారి మీద కోపపడినప్పుడు, తరువాత శిష్యుడు కాని వాడెవడో యేసు నామమున మహత్కార్యములు చేయుచున్నాడని ఫిర్యాదు చేసినప్పుడు యేసు ఇతనిని గద్దించినట్లుగా మనము సువార్తలలో (లూకా9:5, మార్కు 9:38) చూచుచున్నాము. పస్కా భోజనమును సిద్ధపరచుట కొరకు పేతురుతో సహా యోహాను కూడా నియమింపబడెను (లూకా 22:8). చివరి రాత్రి భోజన సమయములో యేసును ఆనుకొని ఆయన ప్రక్కన కూర్చుండగలిగిన అదృష్టమునకు ఇతడు పాత్రుడాయెను. ప్రధాన యాజకునితో నున్న పరిచయంతో యేసు విచారణ సమయములో విచారణ మందిరము లోపలికి పోగలిగెను (యోహాను 18:16). సిలువ మీద నున్నప్పుడు యేసు ఆదేశించిన ప్రకారము- యేసు తల్లియైన మరియను తల్లిగా స్వీకరించి తన యింటిలో చేర్చుకొనెను (యోహాను 19:26). తిరిగివచ్చి రోమా సైనికుడు ఈటెతో యేసు ప్రక్కలో పొడచినప్పుడు గాయముగుండా రక్తము నీళ్లు కారుచున్న దృశ్యాన్ని ఇతడు కళ్ళారా చూచి తన సువార్తలో దానిని గూర్చి సాక్ష్యమిచ్చెను. యేసు పునరుత్థానుడై లేచియున్నాడను వార్తను నమ్మిన వారిలో ప్రథముడు

(20:2-10). యెరూషలేములో సంఘమును స్థాపించి, యేసు తల్లియైన మరియ మరణానంతరము ఎఫెసుకు పోయి అక్కడ స్థిరపడి కొన్నాళ్ళు పత్మాసు ద్వీపములో బందీగ నుండి తిరిగి ఎఫెసుకు వచ్చెను. ఇతడు ఒక సువార్త గ్రంథమును, మూడు పత్రికలను, ప్రకటన గ్రంథమును క్రీ.శ. 70-98 మధ్య కాలములో రచించి, క్రీ.శ. 98లో మరణించెనని చరిత్ర ద్వారా తెలియవచ్చుచున్నది.

## సువార్తను గూర్చి...

ఈ సువార్తలో ముఖ్యంగా యేసు దేవుని కుమారుడైన క్రీస్తు అనియు ఆయన తన శ్రమ మరణ పునరుత్థానములు ద్వారా వీటిని కనబరుచుకొనెననియు మేము చూడవచ్చును. మిగిలిన మూడు సువార్తలు ఒక విధముగా సువార్తను ప్రకటించగా ఈ సువార్త కేవలము ఆయనయొక్క దైవత్వమునకు ప్రాధాన్యత నిచ్చి, రక్షణ దేవుడు మానవులకు ఇచ్చిన ఒక ఈవియనియు విశ్వాసము ద్వారా దానిని పొందవచ్చుననియు మనకు బోధించుచున్నది. ఈ సువార్తలో సువార్తికుడు యేసుక్రీస్తు దైవకుమారుని అవతారమని ప్రజలు నమ్మునట్లు ఆయన మహిమను చూపించు అద్భుతములను ఆయన విరోధులతో చేసిన వాద ప్రతివాదములను వ్రాసి, మృతులలో నుండి లేచుట ద్వారా తన దైవత్వమును నిరూపించు కొనెనని మనకు చూపి యున్నాడు. ఈ సువార్తలో ముఖ్యముగా యెరూషలేములో జరిగిన సంగతులను యోహాను చక్కగా గమనించి ఆయా సంగతులననుసరించి ఆ బోధలను లోతుగా గ్రహించి తన సువార్త ద్వారా మనకందించెను.

# యోహాను సువార్త-అనుక్రమణిక

| అధ్యా. వచ | పాఠ్య సారాంశము |
|---|---|
| 1:1-5 | ఉపోద్ఘాతము-వాక్యము మానవావతార మెత్తుట |
| 1:6-14 | వాక్యము శరీరధారియై మన మధ్య నివసించుట |
| 1:15-18 | బాప్తిస్మ మిచ్చు యోహాను ప్రకటన |
| 1:19-28 | బాప్తిస్మ మిచ్చు యోహాను సాక్ష్యము |
| 1:29-36 | లోకపాపమును మోసికొనిపోవు దేవుని గొఱ్ఱెపిల్ల |
| 1:37-42 | యోహాను శిష్యులు-యేసు శిష్యులు |
| 1:43-51 | ఫిలిప్పును నతనయేలును యేసు పిలుచుట |
| 2:1-11 | కానాపురములో వివాహము-నీళ్ళను ద్రాక్షారసముగా మార్చుట |
| 2:12-22 | యేసు దేవాలయమును శుద్ధి చేయుట |
| 2:23-25 | అద్భుతములనుచూచి అనేకులు ఆయన నామమందు విశ్వాసముంచిరి |
| 3:1-21 | నీకొదేమునకు యేసు బోధ-క్రొత్తగా జన్మించుట |
| 3:22-36 | యేసుని గూర్చి బాప్తిస్మమిచ్చు యోహాను చివరి సాక్ష్యము |
| 4:1-3 | యేసు యూదయ దేశము విడచి గలిలయ దేశమునకు తిరిగి వెళ్ళుట |
| 4:4-26 | యాకోబు బావి వద్ద సమరయ స్త్రీ తో సంభాషణ |
| 4:27-42 | సమరయ స్త్రీ తో సంభాషణ యొక్క ఫలము |
| 4:43-54 | యేసు గలిలయలో ప్రధాని కుమారుని స్వస్థపరచుట |
| 5:1-9 | బెతస్థ కోనేటి వద్ద వ్యాధిగ్రస్థుని స్వస్థపరచుట |

| | |
|---|---|
| 5:10-16 | విశ్రాంతి దినమున స్వస్థపరచినందుకు యూదుల ఆగ్రహము |
| 5:17-23 | యేసు వారిని గద్దించుట |
| 5:24-47 | యేసుని గూర్చి సాక్ష్యము |
| 6:1-14 | ఐదు వేల మందికి ఆహారము పెట్టుట |
| 6:15-21 | యేసు ఒంటరిగా వెళ్ళుట-సముద్రములో నీళ్ళపై నడచుట |
| 6:22-27 | సూచక క్రియ చేయవలసినదిగా యేసును ప్రజలు అడుగుట |
| 6:28-59 | జీవాహారము గూర్చిన ఉపదేశము |
| 6:60-67 | శిష్యులలో అనేకులు వెనుతిరుగుట |
| 6:68-71 | యేసును క్రీస్తని పేతురు ఒప్పుకొనుట |
| 7:1-9 | యూదుల పర్ణశాలల పండుగ-అవిశ్వాసులైన సోదరుల అభ్యర్థన |
| 7:10-13 | పర్ణశాలల పండుగలో యేసు బోధలు |
| 7:14-36 | తాను దేవునియొద్ద నుండలవచ్చితినని యేసు బోధించుట |
| 7:37-53 | జీవ జలము గూర్చిన బోధ |
| 8:1-11 | వ్యభిచారములో పట్టుబడిన స్త్రీ |
| 8:12-59 | యేసు ప్రపంచమునకు వెలుగు |
| 8:21-30 | రానున్న నాశనమును గూర్చి మెళకువ |
| 8:31-45 | సత్యము మిమ్మును స్వతంత్రులునుగా చేయును (యూదులతో వాదము) |
| 8:46-59 | యేసు-అబ్రాహాము |
| 9:1-41 | యేసు పుట్టు గ్రుడ్డివానిని స్వస్థపరచుట |
| 10:1-9 | మంచి గొర్రెల కాపరి ఉపమానము |
| 10:11-21 | క్రీస్తు మంచి గొర్రెల కాపరి |
| 10:22-30 | యెరూషలేములోయేసు ఆలయ ప్రతిష్ట పండుగకు హాజరగుట |
| 10:31-42 | యూదులతో సంభాషణ-వారితో విరోధము |
| 11:1-16 | లాజరు వ్యాధిగ్రస్థుడగుట-మరణించుట |
| 11:17-32 | యేసు బేతనియకు చేరుట |
| 11:33-44 | చనిపోయిన లాజరును యేసు సజీవునిగా లేపుట |
| 11:45-53 | ప్రధానయాజకులు యేసును చంపుటకు కుట్ర పన్నుట |
| 11:54-57 | యేసు తిరిగి ఎఫ్రాయిముకు పోవుట |
| 12:1-11 | యేసుకు బేతనియలో తైలాభిషేకము |
| 12:12-19 | క్రీస్తు జయోత్సవములతో యెరూషలేములో ప్రవేశించుట |
| 12:20-26 | హెల్లేనీయుల కోరిక-యేసు బహిరంగ బోధ |
| 12:27-36 | క్రీస్తుకు సాక్ష్యముగా ఆకాశమునుండిలశబ్దము |
| 12:37-43 | యూదులలో అవిశ్వాసము-కొందరు రహస్య శిష్యులు |

| | |
|---|---|
| 12:44-49 | యేసు చేసిన బహిరంగ బోధయొక్క సంగ్రహము |
| 13:1-17 | పస్కాభోజనము-యేసు శిష్యుల పాదములు కడుగుట |
| 13:18-30 | యూదా ద్రోహమును గూర్చి, ముందుగా తెలియజేయుట |
| 13:31-35 | క్రొత్త ఆజ్ఞ-ప్రేమ |
| 13:36-38 | పేతురు తన విషయములో బొంకునని ముందుగా తెలియజేయుట |
| 14:1-11 | తండ్రియొద్దకు నేనే మార్గమును, సత్యమును, జీవమును |
| 14:12-17 | ఆత్మ వాగ్దానము చేయబడుట |
| 14:18-31 | నేను జీవించుచున్నాను గనుక మీరును జీవింతురు |
| 15:1-8 | నేను నిజమైన ద్రాక్షావల్లిని-తీగెలు మీరు |
| 15:9-17 | నా ప్రేమయందు నిలిచియుండుడు |
| 15:18-27 | లోకము-సత్యస్వరూపి |
| 16:1-6 | యేసు తన శిష్యులకుచెప్పిన చివరి మాటలు |
| 16:7-15 | సత్యస్వరూపియైన ఆత్మ మిమ్మును సర్వసత్యములోనికి నడుపును |
| 16:16-22 | కొన్నాళ్ళు మీరిక నన్నుచూడరు మరికొన్నాళ్ళకు చూచెదరు |
| 16:23-27 | నా పేరిట తండ్రిని మీరు అడుగునవన్నియు మీ కనుగ్రహింపబడును |
| 16:28-33 | లోకములో మీకు శ్రమ కలుగును అయినను ధైర్యము తెచ్చుకొనుడు |
| 17:1-26 | యేసు యొక్క ప్రార్థన |
| 18:1-12 | యేసు పట్టుకొనబడుట |
| 18:13-18 | పేతురు యేసును వెంబడించుట-క్రీస్తును ఎరుగనని బొంకుట |
| 18:19-24 | ప్రధానయాజకుడు యేసును ప్రశ్నించుట |
| 18:25-27 | పేతురు రెండవమారు మూడవమారు బొంకుట |
| 18:28-40 | రోమా గవర్నరైన పిలాతు ముందు యేసు తీర్పుపొందుట |
| 19:1-18 | పిలాతు యూదులకు లొంగిపోవుట |
| 19:19-27 | యేసు సిలువ వేయబడుట |
| 19:28-30 | యేసు మరణము |
| 19:31-37 | ఈటెతో యేసు పొడవబడుట |
| 19:38-42 | యేసు భూస్థాపన చేయబడుట |
| 20:1-10 | శూన్యమైన సమాధి |
| 20:11-18 | యేసు మరియకు కనబడుట |
| 20:19-25 | యేసు శిష్యులకు కనబడుట |
| 20:26-29 | యేసు తోమాకు కనబడుట |
| 20:30,31 | సువార్త యొక్క ఉద్దేశ్యము |
| 21:1-14 | యేసు తిబెరియ సముద్రతీరమున శిష్యులకు కనబడుట |

| | |
|---|---|
| 21:15-19 | యేసు పేతురుతో చెప్పిన చివరి మాటలు. |
| 21:20-25 | యేసు యోహానును గూర్చిబయలు పరచిన విషయము-ముగింపు |
| 14:12-17 | ఆత్మ వాగ్దానము చేయబడుట |
| 14:18-31 | నేను జీవించుచున్నాను గనుక మీరును జీవింతురు |
| 15:1-8 | నేను నిజమైన ద్రాక్షావల్లిని-తీగెలు మీరు |
| 15:9-17 | నా ప్రేమయందు నిలిచియుండుడి |
| 15:18-27 | లోకము-సత్యస్వరూపి |
| 16:1-6 | యేసు తన శిష్యులకుచెప్పిన చివరి మాటలు |
| 16:7-15 | సత్యస్వరూపియైన ఆత్మ మిమ్మును సర్వసత్యములోనికి నడుపును |
| 16:16-22 | కొన్నాళ్ళు మీరిక నన్నుచూడరు  మరికొన్నాళ్ళకు చూచెదరు |
| 16:23-27 | నా పేరిట తండ్రిని మీరు అడిగినవన్నియు మీ కనుగ్రహింపబడును |
| 16:28-33 | లోకములో మీకు శ్రమ కలుగును అయినను ధైర్యము తెచ్చుకొనుడి |
| 17:1-26 | యేసు యొక్క ప్రార్థన |
| 18:1-12 | యేసు పట్టుకొనబడుట |
| 18:13-18 | పేతురు యేసును వెంబడించుట-క్రీస్తును ఎరుగనని బొంకుట |
| 18:19-24 | ప్రధానయాజకుడు యేసును ప్రశ్నించుట |
| 18:25-27 | పేతురు రెండవమారు మూడవమారు బొంకుట |
| 18:28-40 | రోమా గవర్నరైన పిలాతు ముందు యేసు తీర్పుపొందుట |
| 19:1-18 | పిలాతు యూదులకు లొంగిపోవుట |
| 19:19-27 | యేసు సిలువ వేయబడుట |
| 19:28-30 | యేసు మరణము |
| 19:31-37 | ఈటెతో యేసు పొడవబడుట |
| 19:38-42 | యేసు భూస్థాపన చేయబడుట |
| 20:1-10 | శూన్యమైన సమాధి |
| 20:11-18 | యేసు మరియకు కనబడుట |
| 20:19-25 | యేసు శిష్యులకు కనబడుట |
| 20:26-29 | యేసు తోమాకు కనబడుట |
| 20:30,31 | సువార్త యొక్క ఉద్దేశ్యము |
| 21:1-14 | యేసు తిబెరియ సముద్రతీరమున శిష్యులకు కనబడుట |
| 21:15-19 | యేసు పేతురుతో చెప్పిన చివరి మాటలు. |
| 21:20-25 | యేసు యోహానును గూర్చిబయలు పరచిన విషయము-ముగింపు |

# యోహాను సువార్త 1వ అధ్యాయము

### ఉపోద్ఘాతము – వాక్యము మానవావతారమెత్తుట

ఆదియందు వాక్యముండెను, వాక్యము దేవునియొద్ద ఉండెను, వాక్యము దేవుడై యుండెను. 2 ఆయన
ఆదియందు దేవునియొద్ద ఉండెను. సమస్తమును ఆయన మూలముగా కలిగెను. 3 కలిగియున్న దేదియు
ఆయన లేకుండ కలుగలేదు. 4 ఆయనలో జీవముండెను ఆ జీవము మనుష్యులకు వెలుగైయుండెను. 5 ఆ
వెలుగు చీకటిలో ప్రకాశించుచున్నది గాని చీకటి దాని గ్రహింపకుండెను. 6 దేవునియొద్ద నుండి పంపబడిన
యొక మనుష్యుడు ఉండెను అతని పేరు యోహాను. 7 అతని మూలముగా అందరు విశ్వసించునట్లు అతడు
ఆ వెలుగును గూర్చి సాక్ష్యమిచ్చుటకు సాక్షిగా వచ్చెను. 8 అతడు ఆ వెలుగైయుండలేదు గాని ఆ వెలుగును
గూర్చి సాక్ష్యమిచ్చుటకు అతడు వచ్చెను. 9 నిజమైన వెలుగు ఉండెను అది లోకములోనికి వచ్చుచు ప్రతి
మనుష్యుని వెలిగించుచున్నది. 10 ఆయన లోకములో ఉండెను, లోకమాయన మూలముగా కలిగెను గాని
లోకమాయనను తెలిసికొనలేదు. 11 ఆయన తన స్వకీయుల యొద్దకు వచ్చెను ఆయన స్వకీయులు
ఆయనను అంగీకరింపలేదు. 12 తన్ను ఎందరంగీకరించిరో వారికందరికి, అనగా తన నామమునందు
విశ్వాసముంచినవారికి, దేవుని పిల్లలగుటకు ఆయన అధికారము అనుగ్రహించెను. 13 వారు దేవుని వలన
పుట్టినవారే గాని, రక్తము వలననైనను శరీరేచ్ఛవలననైనను మానుషేచ్ఛవలననైనను పుట్టినవారు కారు. 14
ఆ వాక్యము శరీరధారియై, కృపాసత్య సంపూర్ణుడుగా మన మధ్య నివసించెను తండ్రివలన కలిగిన
అద్వితీయ కుమారుని మహిమవలె మనము ఆయన మహిమను కనుగొంటిమి

### బాప్తిస్మమిచ్చు యోహాను సాక్ష్యము

15 యోహాను ఆయనను గూర్చి సాక్ష్యమిచ్చుచు – నా వెనుక వచ్చువాడు నాకంటె ప్రముఖుడు
గనుక ఆయన నాకంటె ముందటి వాడాయెననియు, నేను చెప్పినవాడు ఈయనే అనియు ఎలుగెత్తి చెప్పెను.
16 ఆయన పరిపూర్ణతలో నుండి మనమందరము కృప వెంబడి కృపను పొందితిమి. 17 ధర్మశాస్త్రము మోషే
ద్వారా అనుగ్రహింబడెను కృపయు సత్యమును యేసుక్రీస్తు ద్వారా కలిగెను. 18 ఎవడును ఎప్పుడైనను
దేవుని చూడలేదు తండ్రి రొమ్మున ఉన్న అద్వితీయ కుమారుడే ఆయనను బయలుపరచెను.

### బాప్తిస్మమిచ్చు యోహాను సందేశము

*(మత్తయి 3:1-12 మార్కు 1: 2-8 లూకా 3:15-17).*

19 నీవెవడవని అడుగుటకు యూదులు యెరూషలేము నుండి యాజకులను లేవీయులను
యోహాను నొద్దకు పంపినప్పుడు అతడిచ్చిన సాక్ష్యమిదే – 20 అతడు ఎరుగననక ఒప్పుకొనెను – క్రీస్తును
కానని ఒప్పుకొనెను. 21 కాగావారు – మరి నీవెవరవు, నీవు ఏలీయావా? అని అడుగగా, అతడు –
కాననెను. 22 నీవు ఆ ప్రవక్తవా? అని అడుగగా – కానని ఉత్తరమిచ్చెను. కాబట్టి వారు – నీవెరవు? మమ్ము
పంపినవారికి మేము ఉత్తర మియ్యవలెను గనుక నిన్ను గూర్చి నీవేమి చెప్పుకొనుచున్నావని అతని నడిగిరి. 23
అందుకతడు– "ఆలకించుడి అడవిలో ఒకడు ప్రకటించుచున్నాడు. ఎట్లనగా – అరణ్యములో యెహోవాకు
మార్గము సిద్ధపరచుడి ఎడారిలో మా దేవుని రాజమార్గము సరాళము చేయుడి (యెషయా 40:3) అని
ప్రవక్తయైన యెషయా చెప్పినట్లు నేను అరణ్యములో ఎలుగెత్తి చెప్పు ఒకని శబ్దము అని చెప్పెను. 24

పంపబడినవారు పరిసయ్యులకు చెందినవారు. 25 వారు – నీవు క్రీస్తువైనను ఏలీయా వైనను, ఆ ప్రవక్తవైనను కానియెడల ఎందుకు బాప్తిస్మమిచ్చుచున్నావని అతనిని అడుగగా, 26 యోహాను – నేను నీళ్ళలో బాప్తిస్మమిచ్చుచున్నాను గాని నా వెనుక వచ్చుచున్నవాడు మీమధ్యను ఉన్నాడు 27 మీరాయన నెరుగరు, ఆయన చెప్పుల వారును విప్పుటకైనను నేను యోగ్యుడను కానని వారితో చెప్పెను. 28 యోహాను బాప్తిస్మమిచ్చుచున్న యొర్దాను నదికి అవతలనున్న బేతనియలో ఈ సంగతులు జరిగెను.

## లోకపాపమును మోసికొనిపోవు దేవుని గొఱ్ఱెపిల్ల

29 మరునాడు యోహాను యేసు తన యొద్దకు రాగా చూచి – ఇదిగో లోకపాపమును మోసికొనిపోవు దేవుని గొఱ్ఱెపిల్ల. 30 నా వెనుక ఒక మనుష్యుడు వచ్చుచున్నాడు ఆయన నా కంటె ప్రముఖుడు గనుక నాకంటె ముందటి వాడాయెనని నేనెవరిని గూర్చి చెప్పితినో ఆయనే ఈయన. 31 నేను ఆయనను ఎరుగనైతిని గాని ఆయన ఇశ్రాయేలుకు ప్రత్యక్షమగుటకు నేను నీళ్లలో బాప్తిస్మమిచ్చుచు వచ్చితినని చెప్పెను. 32 మరియు యోహాను సాక్ష్యమిచ్చుచు – ఆత్మ పావురమువలె ఆకాశమునుండి దిగివచ్చుట చూచితిని ఆ ఆత్మ ఆయన మీద నిలిచెను. 33 నేను ఆయనను ఎరుగనైతిని గాని నీళ్లలో బాప్తిస్మమిచ్చుటకు నన్ను పంపినవాడు – నీవెవని మీద ఆత్మ దిగివచ్చి నిలుచుట చూతువో ఆయనే పరిశుద్ధాత్మలో బాప్తిస్మమిచ్చువాడని నాతో చెప్పెను. 34 ఈయనే దేవుని కుమారుడని నేను తెలిసికొని సాక్ష్యమిచ్చితి ననెను. 35 మరునాడు మరల యోహానును అతని శిష్యులలో ఇద్దరును నిలుచుండగా, 36 అతడు నడుచుచున్న యేసు వైపు చూచి – ఇదిగో దేవుని గొఱ్ఱెపిల్ల అని చెప్పెను.

## యోహాను శిష్యులు – యేసు శిష్యులు

37 అతడు చెప్పిన మాట ఆ ఇద్దరు శిష్యులు విని యేసును వెంబడించిరి. 38 యేసు వెనుకకు తిరిగి, వారు తన్ను వెంబడించుట చూచి – "మీరేమి వెదకుచున్నారు?" అని వారినడుగగా, వారు – రబ్బీ, నీవు ఎక్కడ నివాసమున్నావని ఆయనను అడిగిరి. రబ్బి అను మాటకు బోధకుడని అర్థము. 39 "వచ్చి చూడుడని" అని ఆయన వారితో చెప్పగా వారు వెళ్లి, ఆయన నివాసమున్న స్థలము చూచి, ఆ దినము ఆయన యొద్ద బసచేసిరి. అప్పుడు పగలు రమారమి నాలుగు గంటల వేళ ఆయెను. 40 యోహాను మాట విని ఆయనను వెంబడించిన ఇద్దరిలో ఒకడు సీమోను పేతురుయొక్క సహోదరుడైన అంద్రెయ. 41 ఇతడు మొదట తన సహోదరుడైన సీమోనును చూచి – మేము మెస్సీయను కనుగొంటిమని అతనితో చెప్పి, 42 యేసు నొద్దకు అతని తోడుకొని వచ్చెను. మెస్సీయ అను మాటకు అభిషిక్తుడని అర్థము. యేసు అతనివైపు చూచి – "నీవు యోహాను కుమారుడవైన సీమోనువు నీవు కేఫా అనబడుదువు" అని చెప్పెను. కేఫా అనుమాటకు రాయి అని అర్థము. 43 మరునాడు ఆయన గలిలయకు వెళ్లగోరి ఫిలిప్పును కనుగొని "నన్ను వెంబడించుము" అని అతనితో చెప్పెను. 44 ఫిలిప్పు బేత్సయిదావాడు, అనగా అంద్రెయ పేతురు అనబడు వారి పట్టణపు కాపురస్థుడు. 45 ఫిలిప్పు నతనయేలును కనుగొని – ధర్మశాస్త్రములో మోషేయు ప్రవక్తలును ఎవరిని గూర్చి వ్రాసితిరో ఆయనను కనుగొంటిమి ఆయన యోసేపు కుమారుడైన నజరేయుడగు యేసు అని అతనితో చెప్పెను. 46 అందుకు నతనయేలు – నజరేతులో నుండి మంచిదేదైనా రాగలదా ?అని అతనిని అడుగగా – వచ్చి చూడుమని ఫిలిప్పు అతనితో అనెను. 47 యేసు నతనయేలు తన వద్దకు వచ్చుట చూచి – "ఇదిగో ఇతడు నిజముగా ఇశ్రాయేలీయుడు, ఇతనియందు ఏ కపటము లేదు" అని అతని గూర్చి చెప్పెను.

48 నన్ను నీవు ఏలాగు ఎరుగుదువని నతనయేలు ఆయనను అడుగగా, యేసు– "ఫిలిప్పు నిన్ను పిలువక మునుపే నీవు అంజూరపు చెట్టు క్రిందనున్నప్పుడే నిన్ను చూచితిని" అని అతనితో చెప్పెను. 49 నతనయేలు– బోధకుడా, నీవు దేవుని కుమారుడవు, ఇశ్రాయేలు రాజువు అని ఆయనకు ఉత్తర మిచ్చెను. 50 అందుకు యేసు– "ఆ అంజూరపు చెట్టు క్రింద నిన్ను చూచితినని నేను చెప్పినందువలన నీవు నమ్ముచున్నావా? వీటి కంటె గొప్పకార్యములు చూతువు" అని అతనితో చెప్పెను. 51 మరియు ఆయన– "మీరు ఆకాశము తెరవబడుటయు, దేవునిదూతలు మనుష్యకుమారుని పైగా ఎక్కుటయును దిగుటయును చూతురని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను" అనెను.